


# ముత్యాల చెమ్మచెక్క ముగ్గులేయంగా - రత్నాల చెమ్మచెక్క రంగలేయంగా- మూడు రోజుల మురిపాల సంక్రాంతి గెంతుతూ వచ్చెనమ్మా!

# ఏటేటా వచ్చు సంక్రాంతి

## ఏటిపొడుగునా కల్పించు సౌభాగ్య క్రాంతి!

చెరుకుగెడలను పూజకు గొనిరావడం అంతా చూస్తే తియ్యటి నెయ్యాన్ని పండించే పండుగిదే!

సంక్రాంతికి కొత్త అల్లుళ్లు ఇంటికి రావడం, కూతుళ్ల మేను, మనములు కులుకుతూండడం ఒక ప్రక్క వెలుగైతే- సంక్రాంతికి ముందూ సంక్రాంతికీ గంగిరెద్దులవాళ్ళు, ఎద్దులకు మువ్వలూ, రంగురంగుల పట్టాలతో అలంకరించి- ప్రతి ఇంటి వాకిట నిలుపుతూ 'అయ్యగారికీ దణ్ణం పెట్టు, అమ్మగారికీ దణ్ణం పెట్టు! కొత్త పెళ్ళికూతుళ్ళ కులుకు చూడట్టు' అంటూ వస్తారు. బుడబుగ్గలక్కలవారు 'అమ్మ పలుకు జగదాంబ పలుకు' అంటూ వస్తారు. భట్రాజులు, పగటివేషగాళ్లు - ఒక్కరననేల ఎందరెందరో వస్తారు.


నెలపొడుగునా పెట్టిన గో- పిడకలను దండలుగా గుచ్చి మంటల్లో వేసి సంబరపడతారు. కొన్ని గ్రామాల్లో పెద్దపెద్ద దుంగలనే భోగిమంటల్లో వేస్తారు. అవి నాలుగైదు రోజులు పొగలు చిమ్ముతూ, కాలుతూంటాయి. మంటలను వేసేవారొకరైతే, చలిన కాచుకునే వారొకరు. మంటలు చుట్టూ తిరుగుతూ వినోదించువారొకరు.



ఆంగ్ల సంవత్సరం క్రొత్తగా జనించు జనవరి ఒకటి నుంచీ, వాకిట ముగ్గులూ, గొబ్బెమ్మలతో సంక్రాంతి సంరంభం ప్రారంభమవుతుంది. క్రమం తప్పకుండా జనవరి 14, 15, 16 తేదీలలో వచ్చు క్రాంతి పండుగ సంక్రాంతే!

సూర్యుడు మకరరాశిలోకి అడుగిడు సమయం కాబట్టి మకరసంక్రమణం అంటాం. పొంగళ్ళు చేస్తాం. తమిళదేశంలో 'పొంగలో పొంగలి'యని ఉవ్విళూరుతూ ముగ్గులు చుట్టూ తిరుగుతారు. ఉత్తరాయణ పుణ్యకాలమనే చెప్పుకునే పుణ్యకాలమూ సంక్రాంతే! గోదాదేవి 30 రోజులూ, 30 పాశురాలనూ చదివి, రంగనాథుణ్ణి పరిణయమాడే కళ్యాణప్రదరోజులివే! సంక్రాంతి నుంచే సూర్యుని కిరణాల వాడీ వేడీ పెరుగుతుంది. సూర్యనారాయణమూర్తికి పొంగళ్ళు పెట్టడం,

**ముత్యాల చెమ్మచెక్క - ముగ్గులేయంగా**
**రత్నాల చెమ్మచెక్క రంగులేయంగా-**
**వచ్చేనమ్మా సంక్రాంతి!**
**మురిపాలలొలికే మూడు రోజుల సంక్రాంతి!**
**భోగినాడు భోగిపళ్ళు! సంక్రాంతినాడు**
**పొంగళ్ళు! కనుమనాడు నోములు!**
**ముక్కనుమనాడు పశువుల అలంకారాలు**
**ఎడ్లబండ ఊరేగింపులు**






ఉందమ్మా ఉందమ్మా! సంవత్సరంలో ఇలాంటి పండుగ ఉందా! ఆబాల గోపాలంతో పశుపక్ష్యాదుల నువ్విళ్ళూటించే పండుగ ఇదే! జనవరి 1న ఆంగ్ల సంవత్సరాది వచ్చినట్లు- జనవరి14, 15, 16 రోజుల్లో సంకురాత్రి సంబరం వస్తుంది. తేదీలు మారవు. తేనెలొలుకు తీపిచెరకు గెడలు వాకిటి ముంగిటలకు రాకుండా ఉండపోదు! ఇంటి మనుషుల కానందం! ఇంటి పశువుల కానందం! ఇంటికి అల్లుళ్ళ కానందం! అమ్మాయిలు కులుకులొలికే ఆనందం. మరదళ్ళపై హాస్యోక్తులు పరవశం.

బుజిబుజిలేకుల పిల్లుందా? బుజ్జా రేకుల పిల్లుందా? మీ ఇంటి పాపలకు భోగిపళ్ళు పోస్తున్నారా! మా యింటి పాపకు పోస్తున్నాం. మీ యింటికి మేము వస్తాం! మా ఇంటికి మీరు రండి! ఇంటికి దీపం వెలుగైతే కంటికి పాప వెలుగు! మా యిల్లు మీ యిల్లు సకల సౌభాగ్యాలతో తేజరిల్లు.

మంచిమనసులన్నీ పొంచి ఉన్నాయ్! మంచి ఆనందం పొందడం మన వంతూ! మూడు రోజుల పండుగ వస్తుందమ్మా! నిజానికి వత్సరాది అనిపిస్తుందమ్మా! శుభాలు పలికే గంగిరెద్దు దొరల వస్తారు. ఢళా ఢమఢక్కీ నాదంతో బుడబుడక్కలు వస్తారు....





# నగరం వాకిట రంగురంగుల రంగవల్లులు



శీతాకాలం, వేకువజామున మంచు దుప్పటి కప్పించుకొని పల్లెపడుచు వాకిట్లో కళ్లాపి జల్లి ముగ్గుపెడుతూ వుంటే ఎంతో ఉల్లాసంగా ఉంటుంది. పల్లెల్లోనే తెలుగుదనం తరగిపోతున్న రోజులివి. చెన్నయ్ మహానగరంలో తెలుగువారు ముగ్గులు వేసినట్లు వేస్తున్నారా? ఊరుదాటి నగరానికి వచ్చి, అగ్గిపెట్టెల్లాంటి అపార్ట్‌మెంట్లలో వుంటున్నా, ముత్యాల ముగ్గులు తీర్చిదిద్దే సమయం వారికుంది. స్థలము లేకపోయినా, సంస్కృతిని, సంప్రదాయాన్ని విడిచిపెట్టకుండా, భావితరాలకు తెలుగు వారసత్వాన్ని పరిచయం చేస్తున్న కుటుంబాలు అనేకం ఉన్నాయి. క్రొత్త సంవత్సరం, సంక్రాంతి కలిసి రావడంతో ఇళ్ళముందు, వున్నంతలోనే అందమైన రంగవల్లులు తీర్చిదిద్దిన తెలుగు ఆడపడచుల ఆసక్తి 'ఆహా' అనిపిస్తుంది. ముగ్గులు వేయడం ఓ కళ, ఓ సంప్రదాయం. ఓ అనుభవం. ఓ అనుభూతి.






ఉయ్యాలలో ఉండే బిడ్డల్నుంచీ, బుజ్జిబుజ్జి నడకలు వేసే పిల్లల వరకూ, కర్ర ఆసరాగా నడిచే తాతయ్యలవరకూ - తువ్వాయి (ఆవుదూడలు) ల్నుంచీ క్షీరప్రదాతయైన గోవులవరకూ, పిచ్చుకల నుంచీ పక్షుల వరకూ సకలానందదాయిని ప్రదాయిని సంక్రాంతి.

పాడిపంటలక్ష్మి యింట - ప్రకృతే సంక్రాంతి వెంట
పుడమితల్లిసేద తీర్ప - పుణ్యమాస రుతువు వచ్చెనంట
అష్టదళముగ్గులు పెడతారు - మధ్యలో
ధాన్యమో, బియ్యమోపోసి - మట్టితో చేసిన
గౌరీదేవిని పెట్టి పూజల్లు చేసి హారతుల్లిస్తారు.

పండుగ పండుగకూ మన తెలుగువాళ్ళు ముగ్గులు పెడతారు. కాని సంక్రాంతి ముందు నుంచీ పెట్టే ముగ్గుల్లో ఓ ప్రత్యేకత ఉన్నది. రథం లాంటి ముగ్గును వేసి ప్రక్కయింటికి కలుపుతారు. ఇది ఇరుగు పొరుగుల కలిమికి చిహ్నం. గొబ్బిళ్ళ పరమార్థం, గొబ్బెమ్మ వేడుకల వైభవంలో అలివికాని అంతరుచీ, శుభ్రతా, పవిత్రత ఉంది. ఆ వైభవాన్ని కొంత యిక్కడ రుచి చూద్దాం. మధ్యన గొబ్బిళ్ళతో అలంకరిస్తారు. గోమయంతో గుండ్రంగాను, శంఖాకారంలోను ముగ్గులు చేసి వాటికి పసుపుకుంకుమలు, పువ్వులు అలంకరిస్తారు. గొబ్బెమ్మను గోమాతకు ప్రతిరూపంగా భావించి పూజిస్తారు. ఈ గొబ్బిళ్ళ చుట్టూ చేరి బాలికలు, స్త్రీలు చప్పట్లు కొడుతూ గుండ్రంగా తిరుగుతూ పాటలు పాడతారు. దీన్నే గొబ్బితట్టడం, గొబ్బిపాటలు అంటారు. గొబ్బిళ్లను బంతి, చామంతి, గుమ్మడి పువ్వులతో అలంకరిస్తారు. గొబ్బెమ్మగా రూపాంతరం చెందిందని చెబుతారు. గొబ్బిళ్లను సరిసంఖ్యలో పెట్టకూడదు. మూడుగొబ్బిళ్ళను తల్లి గొబ్బిళ్లని, సాయంత్రం పెట్టే వాటిని సందె గొబ్బిళ్ళని అంటారు. గొబ్బిళ్ళకు అటుకులు, సెనగపప్పు, బెల్లం, కొబ్బరిముక్కలు, అరటిపళ్ళు నైవేద్యంగా పెడతారు. గొబ్బిళ్లముందు దీపావళి రోజున పెట్టినట్టే ప్రమిదలలో నూనె పోసి దీపాలు వెలిగించి పెడతారు.



సంప్రదాయాల్ని గౌరవిస్తూ మదిమెచ్చే మంచి మొగుడు రావాలనీ కోరుకుంటూ కన్నెలంతా గౌరీవ్రతం చేస్తుంటారు. అలాగే.. ఈ పండుగ పూటా వినిపించే గొబ్బిపాటలు లిఖించిన అజ్ఞాత కవులెవరో కాని... సాహిత్యాకాశాన ఇప్పటికీ.. ఎప్పటికీ చిరంజీవులే. ఈ వేడుకల జాబితా ఇంతటితో సరి అనుకుంటే... పప్పులో కాలేసినట్టే.. సంక్రాంతి అనగానే ఎవరికైనా కోడిపందాలు, ఎడ్ల పందాలు, గంగిరెద్దుల ఆటలు, హరిదాసు సంకీర్తనలు గుర్తుకురావటం సహజం. ఇప్పటికీ పట్టణాలల్లో వృత్తి వ్యవహారాల దృష్ట్యా బతికేస్తున్న ఎందరెందరో... సంక్రాంతి పండుగ వస్తుందంటే.. సొంతూళ్లకు పయన మవుతారు. అక్కడి పందాల్లో పాలుపంచుకుని పునర్జీవితులయ్యామంటూ పులకించి పోతారు.



ముచ్చటైన ఈ మూడురోజుల పండగలో మొదటిరోజైన భోగి పండుగనాడు.. పసిపిల్లల శిరసున అక్షింతలు వేయడంతో పాటు, 'ఇరుగు దిష్టి.... పొరుగుదిష్టి...